1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

సోమవారం | అక్టోబర్ 14.2024 | www.navatelangana.com

'తల్లిదండ్రులను బాగా చూసుకుంట'

నవతెలంగాణ-పెద్దవూర



తనని కష్టపడి చదివించిన తల్లిదండ్రులను, కుటుంబాన్ని బాగా సూసుకుంటానని 2024ఎస్టీటీ కేటగిరిలో స్కూల్ అసిస్టెంట్ జాబ్ సాధించిన రమావత్ వాసవి తెలిపారు. ఆదివారం ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ పలు విషయాలు వెల్లడించారు. పెద్దవూర మండలం కోమటికుంటతాండకు చెందిన తమది పేదకుటుంబమని, ముగ్గురుని చదివించే స్తోమత లేక తన ఇద్దరు సోదరిలను కూలీకి పంపి తనని ఒక్కదాన్నే చదివించారని తెలిపారు. వారి కష్టాన్ని వృధా కాకుండా తాను జాబ్ సాధించడం సంతోషంగా ఉందని తెలిపారు.

మహమ్మద్ హసేనకు అబ్దుల్‌కలాం ప్రతిభా పురస్కారం

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



అక్టోబర్ 5 అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాలియా తెలుగుశాఖ సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్.మహమ్మద్ హసేనకి 2024 సంవత్సరానికి గాను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం ఇస్తున్నట్లుగా సదరన్ ప్రయివేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు సాహిత్యంలో విశేషమైన కృషి చేస్తున్నందుకుగాను, అదేవిధంగా గత రెండు దశాబ్దాలుగా అధ్యాపక వృత్తిలో ఉంటూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థానాలలో స్థిరపడే విధంగా తీర్చిదిద్దినందుకుగాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పురస్కారం ఈనెల 20వ తేదీన గుంటూరులో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు చేతులమీదుగా అందుకుంటారు. ఈ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకులు, సాహితీ మిత్రులు, బంధువులు అభినందనలు తెలిపారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు



నల్లగొండలో..

- జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

విజయదశమి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి అందరికీ అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ శరత్‌చంద్రపవర్ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో ఎస్పీ శనివారం ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని, అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంటీ విభాగం వద్ద వాహనాల పూజ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాలలో ఎస్పీ డీఎస్పీ రమేశ్, నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి,ఎస్బీ సీఐ రాఘవులు, సీఐ డానియల్, ఆర్ఐలు సంతోష్,శ్రీనివాస్,సురప్ప నాయుడు, నరేష్, ఆర్ఎస్ఐలు సాయిరామ్,రాజీవ్,అశోక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలో దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ ఐశ్వర్య సాయి మందిరంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలోని కనకదుర్గ ఆలయంలో నిర్వహించిన దసరా వేడుకలకు ఎమ్మెల్యే వీరేశం హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్, వైస్‌చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలో కుమ్మరిబజార్‌లో ఏర్పాటుచేసిన కనకదుర్గాదేవి విగ్రహం వద్ద కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చండూరు : మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో సందర్శకులతో సందడి నెలకొంది.కుటుంబం సమేతంగా ప్రజలు జమ్మిచెట్లకు పూజలు నిర్వహించి, జమ్మి ఆకులతో ,,అలయ్ బలయ్,, అన్న అనుభూతిని పంచుకున్నారు.పెద్దఎత్తున బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా సీఐ వెంకట్, ఎస్సై వెంకన్న పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద దసరా వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత వెంకటేష్, డాక్టర్ కోడి శ్రీనివాసులు,కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అనపర్తి శేఖర్, సింగిల్ విండో చైర్‌పర్సన్ కోడి సుష్మా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

చిట్యాల: దసరా పండగ వేడుకలను చిట్యాల పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ వద్ద, జమ్మి చెట్టు వద్ద మున్సిపల్‌చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్ రెడ్డి ప్రజలతో కలిసి డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్ళి ప్రత్యేక పూజలను చేసి దసరా వేడుకలను ప్రారంభించారు.దసరా పండగ సందర్భంగా శ్రీకనకదుర్గా ఆలయంలో, శివాలయంలో, శ్రీబాలనర్సింహ్మా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను చేశారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి గ్రామస్తులతో కలిసి ప్రత్యేకపూజలు చేశారు.చిట్యాల మండలంలోని నేరడ, వెలిమినేడు గ్రామాలలో శ్రీ దేవి శరన్నవ రాత్రోత్సవాల ముంగిపు సందర్భంగా ఆదివారం రథోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మహిళల కోలాటలతో భజనలతో పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ గ్రామంలో గత పదిరోజులుగా పూజలు చేసిన శ్రీకనకదుర్గా దేవి విగ్రహానికి డప్పు చప్పులతో ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ఉత్సవాల నిర్వహాకులు, భవాని మాలదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం విగ్రహాల నిమజ్జనానికి తరలివెళ్ళారు.



నల్లగొండలో..

కిక్కిరిసిపోయిన ఆలయాలు

ప్రత్యేకపూజలు చేసిన మున్సిపల్‌చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండకలెక్టరేట్: విజయదశమి వేడుకలను జిల్లా ప్రజలు ఘనంగా నిర్వహించారు. నల్లగొండ పట్టణ ప్రజలు, భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. ఆలయాలను దర్శించుకొని ఆయుధ పూజ చేశారు. వేదపండితుల ఆధ్వర్యంలో శమీ పూజ జరిపి స్నేహితులు, బంధువులకు జమ్మి పంచిపెట్టారు.పట్టణంలో వివేకానందనగర్‌లో జరిగిన రావణ దహన కార్యక్రమంలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పటాకులు పేలుస్తూ సందడి చేశారు. జిల్లాకేంద్రంలోని రామాలయంలో జరిగిన శమీ పూజలో నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ డీఎస్పీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు చైర్మెన్, డీఎస్పీ దంపతులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ పూజలో వేలమంది భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని సావర్కర్‌నగర్ దుర్గామాత పూజలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా మృతి తీరనిలోటు

- ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి

నవతెలంగాణ-నాంపల్లి



మానవ హక్కుల కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సంపూర్ణ వికలాంగుడైన ప్రొఫెసర్ సాయి బాబా మృతి భావి భారత్‌కు తీరని లోటని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. అక్టోబర్ 12న హైదరాబాద్ నిమ్స్‌లో తుది శ్వాస విడిచిన ప్రొఫెసర్ సాయిబాబాకు పిఎన్ఎం ప్రఘాడ సంతాపం ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సంపూర్ణ వికలాంగుడైన సాయి బాబా ను మతోన్మాదుల పదేళ్ల పాటు నిర్బంధించిందని ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన కనీస మానవీయతను మోడీ ప్రభుత్వం చూపించలేదన్నారు. తర్వాత నిర్దోషి అని తీర్పు వచ్చిందన్నారు. ఆయన చావుకు మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలని చెప్పారు. నిరపరాధిగా చివరకు న్యాయస్థానం తీర్పు ద్వారా విడుదలైనప్పటికీ అప్పటికే ఆరోగ్యం దెబ్బతిన్నదని చెప్పారు. సమ సమాజం కోసం ఆయన కన్న కలలను సాకారం చేయడానికి నేటి తరం కృషిచేయడం ద్వారా ఆయన ఆశయాలు నెరవేర్చాలని పి.ఎన్.యం పేర్కొన్నది. ఆయన మృతికి ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కమిటీ ప్రఘాడ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

మిర్యాలగూడ: మాజీ ప్రొపెసర్ సాయిబాబా మరణం విప్లకారులకు తీరని లోటు అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య అన్నారు. సాయిబాబా మృతి పట్ల స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి మాట్లాడారు. పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేసారని తెలిపారు. చివరి శ్వాస వరకు ప్రజా ఉద్యమాలు చేసారని చెప్పారు. ఆయన మృతి పేద ప్రజల సమాజానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డేగా వీటి, ప్రజాసంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు, మైనారిటీ సంఘాలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

క్లాక్ టవర్: మానవ హక్కుల ఉద్యమ నేత మేధావి ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సంతాపాన్ని తెలుపుతూ ప్రొఫెసర్ సాయిబాబా మానవ హక్కుల ఆదివాసులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా గళం విప్పిన ఫాసిస్ట్ బిజెపి సాగిస్తున్న నిరంకుశ పాలన వ్యతిరేకంగా నిలబడ్డ మేధావి ప్రొఫెసర్ సాయిబాబాలి అని వారి మృతి చెందడం చాలా బాధాకరం అని అన్నారు.

మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు దినోత్సవం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో సమాచార హక్కు, మానవహక్కుల సమితి ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల దినం, సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన దినాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న, ఎస్ఐ సంపత్ గౌడ్ లతో కలిసి సమాచారహక్కు, మానవహక్కుల సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నెకంటి క్రాంతి కుమార్ కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక యూత్ హాస్టల్ లో నిర్వహించిన కార్యక్రమంలో నిర్వహించిన సమావేశంలో కన్నెకంటి క్రాంతి కుమార్ మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా ప్రజలకు కల్పించిన హక్కుల రక్షణ బాధ్యత ధ్యేయంగా ఈ చట్టం పని చేస్తుందని తెలిపారు. సమితి రాష్ట్ర కోశాధికారి జి శివశంకరాచారి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకునే అధికారమే సమాచార హక్కు చట్టం అని, ఈ చట్టాన్ని ఉపయోగించుకొని సామాన్యులు సైతం ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు, మానవ హక్కు-లాసమితి కార్యదర్శి నజీర్, దాసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సక్రు నాయక్, రాందాస్, భద్రయ్య, విజయ్, బాలకాశి, శ్రీనివాస్, శీను తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- సామాజిక కార్యకర్త, యువజన నాయకుడు వల్లంల సంతోష్ యాదవ్

నవతెలంగాణ-మర్రిగూడ



యువత క్రీడల్లో రాణించాలని సామాజిక కార్యకర్త, యువజన నాయకుడు వల్లంలో సంతోష్ యాదవ్ అన్నారు. విజయదశమి పండుగ సందర్భంగా ఆదివారం గ్రామంలో ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంటును నిర్వహించారు. టోర్నమెంట్లో ప్రధమ గెలుపొందిన మాచర్ల హనుమంతు టీంకు రూ.11,116, ద్వితీయ బహుమతి గెలుపొందిన శోభన్ టీంకు రూ.5,116 నగదును బహుమతులను సంతోష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రీడలు, క్రీడాకారుల మధ్య స్నేహభావాన్ని ఐకమత్యాన్ని పెంచుతాయని అన్నారు. గెలిచినవారు మరిన్ని విజయాలను అందుకోవాలని, ఓడినవారు ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని విజయాన్ని అందుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మద్దికాయల ఓంకార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



ఎంసీపీఐయూ వ్యవస్థాపక నేత మద్దికాయల ఓంకార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. ఆదివారం యాద్గార్పల్లి గ్రామంలో నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంసీపీఐయు వ్యవస్థాపక నేత మద్దికాయల ఓంకార్ 16 వర్ధంతి సభ జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లా నేటి సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం ఏపూరి గ్రామంలో ఓంకార్ జన్మించి తన 14వ ఏటనే గ్రామంలో భూస్వాములు నైజాం పాలకులు చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా వెట్టిచాకిరి బానిసత్వానికి, మహిళలపై సాగిస్తున్న దారుణ అకృత్యాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభలో చేరి గిరిల్ల శిక్షణ పొంది సభ్యుడిగా దల నాయకుడిగా, ఏరియా దల కమాండర్‌గా నైజాం రజాకర్, భూస్వామ్య శక్తుల ఆగడాలపై మడమ తిప్పని పోరాటం చేసిన వీర తెలంగాణ విప్లవ యోధుడు ఓంకార్ అన్నారు. 1984 నుండి వ్యవస్థాపక నేతగా అమరత్వం పొందే అంతవరకు ఎంసీపీఐయు పార్టీ నిర్మాణంలో ముందుండి పనిచేసిన గొప్ప నాయకుడు అన్నారు. ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై అక్టోబర్ 17వ తేదీన వరంగల్ జిల్లా మచ్చపురంలో ఓంకార్ స్థూపం వద్ద జరిగే సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, ఎంసిపిఐయు జిల్లా నాయకులు భరత్, కిరణ్, జ్యోతి, పద్మ, మహేష్, కార్తీక్, సందీప్, మౌనిక పాల్గొన్నారు.

బుద్ధవనంలో ధమ్మవిజయం వేడుకలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో సోమవారం దమ్మ విజయం వేడుకలను నిర్వహిస్తున్నట్లుగా తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఎండి బుద్ధవనం ప్రత్యేక అధికారి ఎస్.ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుద్ధుని ధమ్మంపట్ల ఆకర్షితుడ్కైన సామ్రాట్ అశోకుడు, ఇకపై దిగ్విజయం స్థానంలో, ధమ్మ విజయం చేకూరేలా తాను కృషి చేస్తానని శాసనాల ద్వారా ప్రకటించిన సందర్భానికి గుర్తుగా బుద్ధవనంలో ధమ్మ విజయం వేడుకలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. సికింద్రాబాద్ మహేంద్రాహిల్స్‌లోని మహాబోధి బుద్ధవిహార్, మైసూరు-బ్యెలకుప్పెలోని సెరా బౌద్ధవిహారం నుంచి వచ్చే బౌద్ధాచార్యుల సమక్షంలో, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్, పటేల్ రమేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసన సభ్యులు, కుందూరు జయవీర్‌రెడ్డి పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మోక్షానంద బుద్ధవిహార (మోర్తాడ్) అధ్యక్షులు ధమ్మరఖిత ధమ్మ, లతారాజా ఫౌండేషన్ సలహాదారు పి.ఎస్.ఎన్‌మూర్తి తదితరులు హాజరుకానున్నారు.

కులగణనకు ప్రభుత్వ జీవో పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే 60 రోజుల్లో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం జీవో నెం.18 ను జారీ చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి 60 రోజుల్లోనే కులగణన చేపట్టడానికి ప్లానింగ్ డిపార్ట్మెంట్‌ను ఎంచుకోవడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఇది బీసీల పోరాట విజయంగా భావిస్తున్నామన్నారు. సమగ్ర కులగణనకు జీవో విడుదల చేయడం పట్ల సీఎంకి బీసీల తరపున ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో జరిగే కులగణను విజయవంతం చేయాలన్నారు.

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మండల పరిధిలోని యాదగిరిపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుపుకొని ఆదివారం శ్రీ కనకదుర్గ అమ్మవారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాదగిరిపల్లి గ్రామంలో పురవీధులంట అమ్మవారి శోభయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతుందని అన్నారు. ఈ శోదయాత్రలో చందనబోయిన రమేష్, గోలి అంజి, దుండిగాల శివ, దయాకర్, బంటు రేణుక, బంటు దేవి, వరప్రసాద్, చంద్రబోయిన రేణుక, శివ, మోహన్, కాశి, సుజాత, వెంకన్న, పుల్లయ్య, రమేష్, పచ్చిపాల వెంకన్న, చింటూ, రాము, రవీందర్, లింగయ్య, రమేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

వైన్‌షాపు రేకులు పగులగొట్టి రూ.12 లక్షల నగదు అపహరణ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయప్రతినిధి



వైన్‌షాపు రేకులు పగులగొట్టి రూ.12 లక్షలు నగదు అపహరించిన సంఘటన నల్గొండ జిల్లా గుర్రంపోడులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలకేంద్రంలోని ఆదిత్య మద్యం దుకాణంలో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి దుకాణం పైకప్పు రేకులు పగులగొట్టి లోనికి ప్రవేశించి సుమారు రూ.12 లక్షలు నగదు ఎత్తుకెళ్లాడు. శుక్ర, శనివారం రెండు రోజుల కలెక్షన్ డబ్బులు గల్లా పెట్టెలో ఉన్నాయి. దుండగుడు డబ్బు లెక్క పెట్టుకోవడం సీసీ కెమెరా ఫుటేజీలో కనిపించింది. ఆదివారం ఉదయం వైన్స్ షాపు తెరవడానికి వచ్చిన నిర్వాహకులు మద్యం దుకాణం తెరిచి చూడగా దొంగతనం జరిగినట్లుగా గుర్తించారు. వైన్స్‌లో రెండు రోజులుగా అమ్మిన డబ్బులు గల్లాపెట్టెలో ఎందుకు ఉంచారనేది ? ఇందులో. ఎవరి హస్తం ఉన్నదని కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రావణ దహన కార్యక్రమంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ- దేవరకొండ

విజయదశమి పురస్కరించుకొని శనివారం దేవరకొండ పట్టణం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రావణ బొమ్మను ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దహనం చేశారు. అంతకుముందు శమీవృక్షం పూజ నిర్వహించి, దేవరకొండ ప్రాంత ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కరుణతో ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు పండుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,పట్టణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వాసవి మాత నవరాత్రులు

నవతెలంగాణ-నాంపల్లి

వాసవి మాత నవరాత్రుల సందర్భంగా ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో వాసవి మాత శోభాయాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు. మహిళలు, యువకులు, నూతన పాల్గొని ఆటపాటలు కోలాటాలతో ఈ కార్యక్రమాన్ని ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల నాగరాజు, వీరమల్ల లవయ్య, అల్లంపల్లి ఆనంద్, వీరమల్ల నరసింహ, ఉప్పల సత్యనారాయణ, వీరమల్ల కిరణ్, గౌరు కిరణ్, మంచుకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి రూ.10వేల విరాళం

నవతెలంగాణ-చండూరు

మండలంలోని బంగారిగడ్డ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయనిర్మాణానికి తనవంతుగా అదే గ్రామానికి చెందిన సుంకరి చంద్రశేఖర్‌గౌడ్ రూ.10,121 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి రాములుగౌడ్, సుంకరి లింగయ్యగౌడ్, కర్నాటి యాదయ్య, బోయపల్లి రాజు, తలారి ముత్తయ్య, ఇరిగి నర్సింహ, ఇరిగి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా రోడ్డు

- కనిపించని సూచిక బోర్డులు.. ఆదమరిస్తే ప్రమాదమే

నవతెలంగాణ-గుడిపల్లి

నల్లగొండ జిల్లా గుడిపల్లి మండలంలో గల గణపురం రోడ్ నుండి భీమనపల్లి వరకు గల రోడ్డు మొత్తం గుంతలతో ప్రయాణీకులకు ప్రమాదకరంగా మారాయి, ఈ రోడ్డు నిర్మాణం జరిగి దాదాపు 15 సంవత్సరాలు అవుతోంది. గత ప్రభుత్వంలో రోడ్డుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాలు జరిగిన ఎలాంటి పనులు చేయలేదని సంబంధిత గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రమాదకరమైన రోడ్డులో ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేదని అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పది కిలోమీటర్ల ప్రయాణానికి గంటలు గంటలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనాలు నడుపుతున్నం అని ప్రయాణికులు వాపోతున్నారు. ఎప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దుర్గామాతకు పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రములో ఆదివారం భవాని యూత్ ఆహ్వానం మేరకు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వైష్ణవి కన్ స్ట్రక్సన్స్, బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ పాండురంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజకు విచ్చేసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.

నిరంకుశ మతోన్మాద పాలన వల్లే ప్రొఫెసర్ సాయిబాబా మరణం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మానవ హక్కుల కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మేధావి సంపూర్ణ వికలాంగుడైన ప్రొఫెసర్ సాయి బాబాను పదేండ్లు తప్పుడు అభియోగాలపై జైల్లో నిర్బంధించిన నిరంకుశ మతోన్మాద బీజేపీ పాలనవల్లే ఆయన అకాల మరణం చెందాడని కేవీపీఎస్ నార్కట్‌పల్లి మండల కమిటీ పేర్కొంది. ఆదివారం నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి దండు రవి మాట్లాడుతూ అక్టోబర్ 12న హైదరాబాద్ నిమ్స్ లో తుది శ్వాస విడిచిన ప్రొఫెసర్ సాయిబాబాకు తమ సంఘం సంతాపం ప్రకటిస్తుందన్నారు.ఆయన మరణం తీరని లోటన్నారు. సంపూర్ణ వికలాంగుడైన సాయిబాబాను మతోన్మాదులు పదేండ్ల పాటు నిర్బంధించిందని, ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన. మోడీ ప్రభుత్వం కొంచెం కూడా కనికరం చూపించలేదన్నారు.కానీ తర్వాత నిర్దోషి అని తీర్పు వచ్చిందన్నారు. ఆయన చావుకు మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు.

ప్రభుత్వాలు మారినా.. పేదల జీవితాల్లో చీకట్లేనా ?

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



స్వతంత్ర భారత దేశంలో ప్రభుత్వాలు, పాలకులు మారినా పేదల జీవితాల్లో మార్పులేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని అజ్మాపురం గ్రామ పంచాయతీలో సీపీఐ(ఎం) 7వ గ్రామశాఖ మహాసభల సందర్భంగా వస్కుల సుందరయ్య ప్రాంగణంలో అమర వీరులకు నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై మనందరం కలిసి పోరాటం చేసి అసమానతలు లేని నవసమాజం కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీ 11 మందిలో గ్రామ శాఖ కార్యదర్శిగా కంబాలపల్లి చిరంజీవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు వస్కుల నరేష్, సతీష్, రామాంజనేయులు, చంద్రయ్య, ఈదయ్య, కృష్ణయ్య, కనకమ్మ, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

5వ ర్యాంకు సాధించిన ప్రసాద్‌కు సన్మానం



నవతెలంగాణ-మునగాల

డీఎస్సీ ఓపెన్ క్యాటగిరిలో జిల్లాలో 5వ ర్యాంక్ సాధించిన గంధం హరిప్రసాద్ యాదవ్‌ను ఆదివారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మునగాల మండలం గణపవరం గ్రామానికి చెందిన గంధం హరి ప్రసాద్ ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో ఓపెన్ క్యాటగిరిలో బయాలజికల్ సైన్స్‌లో జిల్లాలో ఐదో ర్యాంకు సాధించారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమని గుర్తుచేశారు. నేటి యువత చెడు మార్గాలలో నడవకుండా ప దిమందికి ఆదర్శంగా తీసుకొని క ష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. గ్రామానికి చెందిన సైదులు, ప్రవళిక, శ్రావణిలు ఎస్జీటీలో నియామకం కావటం అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమంలో యూత్ అధ్యక్షుడు గం ధం నరేష్, పచ్చిపాల శ్రీ కాంత్, గంధం చిన్న హరి, పచ్చిపాల రవి, లింగరా జు, వినోద్, పవన్, సాయి, వంశీ, వెంకటేష్ పాల్గొన్నారు.


ఏఆర్ కానిస్టేబుల్ వీరంగం.. ఏఎస్ఐపై దాడి

నవతెలంగాణ-చిలుకూరు

దసరా ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అయిన శనివారం రాత్రి మండలంలోని బేతవోలు గ్రామంలో ఏఆర్ కానిస్టేబుల్ వీరంగం సృష్టించాడు. పోలీసులు ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బేతవోలు గ్రామంలో ఉన్న కనకదుర్గమ్మ దేవాలయం వద్ద డ్యూటీలో ఉన్న ఏఎస్ఐ వెంకటేశ్వర్లుపై ఏఆర్ కానిస్టేబుల్ వరకుమార్ దాడి చేయడంపై ఉద్రిక్త చోటు చేసుకుంది. బేతవోలు మాజీ సర్పంచ్ భర్త వట్టికూటి నాగయ్య మూత్ర విసర్జన చేస్తుండగా అటువైపుగా వెళ్తున్న ఏఆర్ కానిస్టేబుల్ వెనక నుండి ఫోటోలు తీసి తన్నాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణ కాస్త ఉధృతంగా బీసీ ఎస్సీ ఇరు వర్గాల మధ్య రాళ్ళు రువ్వుకున్నారు. ఈ దాడిలో నాగయ్య వర్గీయులకు తలకాయ పగిలి తీవ్ర రక్తస్రావం అయినది వెంటనే అతడిని కోదాడ వైద్యశాలకు తరలించారు. ఇదే సమయంలో డ్యూటీలో ఉన్న ఏఎస్ఐ వెంకటేశ్వర్లుపై కూడా దాడి చేశాడు. దీంతో పోలీసులు లాటి చార్జి చేసి గుంపులను చెదరగొట్టారు గుండెపంగు వర కుమార్ రెమిడీల వినోదు తమలపాకుల నరసింహారావు నెమ్మది ప్రభు వంగూరి నవీను రెమిడీల బజారు తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సర్పంచ్ ఎన్నికల కోసం ఎదురుచూపులు

- సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటనతో ఆశావహుల్లో ఆనందం
- రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్
- రిజర్వేషన్లు మారే అవకాశం
- జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని గత కొంతకాలంగా ఆశావహులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రెడీ అయిపోయిన నేతలు ప్రజలను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతి సందర్భాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు ఇప్పటికే మొదలు పెట్టారు. ఈ ఏడాది ఫిబ్రవరితో సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తికాగా.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది.

ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలపై నిర్వహణపై రేవంత్ సర్కార్ కీలక అప్డేట్ ఇచ్చింది. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రానున్నట్లు వెల్లడించింది. ఎస్సీ వర్గీకరణ అమలుపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించగా.. ఈ మేరకు తీర్పును అమలు చేసేందుకు 60 రోజుల్లో నివేదిక సమర్పించేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను సైతం తక్షణమే ప్రారంభించాలన్నారు. క్షేత్రస్థాయి నుంచి వినతులు, ఫిర్యాదుల స్వీకరణ కోసం ఉమ్మడి పది జిల్లాల్లో ఏకసభ్య కమిషన్ పర్యటించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. 60 రోజుల్లో సర్వేను పూర్తిచేసి డిసెంబరు 9లోగా నివేదిక సమర్పించాలని కమిషన్‌ను సీఎం ఆదేశించారు. సర్వే పూర్తయితే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంటే ఈ ఏడాది చివర్లో, లేదంటే జనవరిలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.

జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు..

జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు ఉండగా ఇటీవల 11 పంచాయతీలను అదనంగా ఏర్పాటు చేయడంతో వాటి సంఖ్య 486కు చేరింది. 23 మండలాల్లోని 486 గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న 4322 వార్డులకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటి జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది.

రిజర్వేషన్‌లు మారే అవకాశం..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్లు 10 ఏండ్ల వరకు కొనసాగే విధంగా ఏర్పాటు చేయగా.. ఈసారి కూడా అదే అమలులో ఉంటుందని అందరూ భావించారు. అలాగే ఓటరు జాబితా రూపొందించిన నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలు పాత రిజర్వేషన్ ప్రకారమే జరుగుతాయని ఆశావహులు అనుకున్నారు. కానీ రేవంత్ రెడ్డి బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు మారే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ



నవతెలంగాణ-సూర్యాపేట

విజయదశమి పండుగను పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, జనర్ధన్ రెడ్డి లతో కలిసి ఎస్పీ దుర్గాదేవి, ఆయుధ పూజలు చేశారు.అనంతరం పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంచి పండుగ శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో డివిజన్ డీఎస్పీ రవి,ఏ.ఆర్ డీఎస్పీ నరసింహ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు,ఆర్ఐ నారాయణ రాజు, ఆర్.యస్ఐ లు సురేష్, సాయిరాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గామాతా చీరను దక్కించుకున్న ముస్లిములు

- మతసామరస్యం పట్ల వెల్లువెత్తిన ప్రశంసలు



నవతెలంగాణ-తుంగతుర్తి

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో విజయదశమి సంబరాల్లో భాగంగా నిర్వహించిన దుర్గామాత చీర వేలం పాటలో ముస్లిం సోదరులు ఎండి సిద్ధిక్ పాష, ఆజం అలీ పాల్గొని చీరను రూ. 4,100కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో చాలామంది పోటీపడి వేలం హెూరాహెూరీగా సాగింది. చివరకు గ్రామానికి చెందిన ముస్లింలు వేలం పాటలో పాల్గొని అమ్మవారి చీరను దక్కించుకున్నారు. ఈ సంఘటన కులమత సామరస్యతకు ప్రత్యేకతగా నిలవడంతో పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎండి సిద్ధిక్ పాష మాట్లాడుతూ భగవంతుడు సర్వాంతర్యామి అని, దుర్గామాత కృప దేశ ప్రజల అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లింలు సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. గతంలో గ్రామాల్లో కుల మతాలకతీతంగా ఒకరి పండుగలో ఒకరిని పిలుచుకుంటూ కలతలు లేని ప్రశాంత ఆరోగ్యకర జీవనాన్ని కొనసాగిస్తూ ఉండేవారు. అలానే ఉంటూ మానవత్వాన్ని చాటుకుంటూ ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు డాక్టర్ కుంచాల శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు బుర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దొంగరి గోవర్ధన్, అసనాబాద సత్యనారాయణ, పోతరాజు, రేగటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నిబంధనలకు లోబడి వ్యాపారం నిర్వహించుకోవాలి

- ఏఎస్పీ నాగేశ్వర్ రావు



నవతెలంగాణ-సూర్యాపేట

వ్యాపారులు నిబంధనలకు లోబడి తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని, వినియోగదారుల నమ్మకంతోనే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ఏఎస్పీ నాగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి పవన్ మొబైల్స్ దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన వస్తువులు విక్రయించి వినియోగదారుల నమ్మకం పొందాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నల్లగొండ పవన్, నల్లగొండ కృష్ణవేణి, లతీఫ్, రఫీ, షబ్బీర్, నాగబాబు, విక్రం తదితరులు పాల్గొన్నారు.

లక్కీడ్రాలో స్కూటర్‌ను గెలుపొందిన పాండు గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

దేవి శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో ఏర్పాటు చేసిన శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించిన లక్కీ డ్రా లో బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, దుమారం సినిమా కో ప్రొడ్యూసర్, విలన్ ఎల్గూరి పాండు గౌడ్ కు స్కూటర్ వరించింది. లక్కీ డ్రా లో తన పేరు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారని ఆయన అన్నారు. భగవంతున్ని నమ్ముకుంటే మంచే జరుగుతుందన్నారు. దుమారం సినిమా సైతం శ్రీ కనకదుర్గమ్మ ఆశీస్సులతో విజయవంత కావాలని అమ్మని వేడుకున్నట్లు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని గోరంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారెడ్డి, లక్ష్మణా చారి, పూర్వ విద్యార్థులు వర్దేల్లి వెంకట్ నారాయణ గౌడ్, వెంకన్న, నాగేశ్వరరావు, తోట యాదగిరి, గుండాల లింగయ్య యాదవ్, వర్దల్లి మాధవి, నిర్మల, సురేఖ, సుహాసిని, ప్రతిపాక శ్రీనివాస్, హుస్సేన్‌పాల్గొన్నారు.

అరుణోదయ నాగన్నకు అవార్డు

నవతెలంగాణ-మోతె

తాడిత పీడత ప్రజల వైపు నిలబడి వర్గ పోరు బాట లో గేయాలు ఆలపించిన అరుణోదయ నాగన్న సుద్దాల హనుమంతు జాతీయ అవార్డు దక్కడం ప్రజల పాటకు దక్కిన గౌరవమని తెలంగాణ సంస్కృతిక సారథి జిల్లా కార్యదర్శి గంట బిక్షపతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అరుణోదయ నాగన్న అవార్డు కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పల్లెల లక్ష్మణ్ రాము కె నాగలక్ష్మి వెంకన్న రఘు పాల్గొన్నారు.

అడిషనల్ పీపీకి ఘన సన్మానం

నవతెలంగాణ-కోదాడ రూరల్



కోదాడ సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది సిలివేరు వెంకటేశ్వర్లకు కుమ్మరి కులస్తులు పలువురు అధికారులు కలిసి వారినివాసంలో ఆదివారం ఘనసన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వారి నివాసంలో చలిగంటి రామారావు అధ్యక్షతన ఏర్పాటు సన్మాన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం లాంటివారు సిలివెరు వెంకటేశ్వర్లు అన్నారు. అనేకమందితో పోటీపడుతూ అడిషనల్ పీపీ గా పదవి అధిరోహించడం సంతోషకరమన్నారు. ఇంకా అనేక ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. అడిషనల్ పిపి సిలివేరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాకు సహకరించిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలివాహన సంఘం నాయకులు పలువురు అధికారులు నాయకులు అడిషనల్ బీపీ సిలివర్ వెంకటేశ్వర్లు వాణీ దంపతులను శాలువాలు, పూలమాలలతో ,బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మామిడి రామారావు, చలిగంటి నర్సయ్య, రాజయ్య, లక్ష్మణ్, మురళి, వెంకయ్య, దామోదర్, సూర్యనారాయణ, హేమలత, వెంకటలక్ష్మి పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో బతుకమ్మలను తీసుకువచ్చి ఆడి పాడిన మహిళలకు ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడం హనుమంతరావు 300 మందికి లక్ష రూపాయలు విలువ చేసే బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, ఏసుబ్,సొందు, శ్రీరామ్ భద్రయ్య,యాదయ్య,నరేందర్, మాలిక్, శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పసునూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులందరూ కలిసి సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మురళి శ్రీను రమేష్ వీరస్వామి అంజయ్య నవీను కృష్ణ నరసయ్య మారయ్యకరుణాకర్ పాల్గొన్నారు.

సాయిబాబ మరణానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

నవతెలంగాణ-నూతనకల్


అర్వపల్లి

ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబ మరణానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పెద్దింటి రంగారెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో అయిన చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా 10ఏండ్లు నాగపూర్ జైల్ అండ సెల్ లో పెట్టి క్రూరంగా కేంద్ర ప్రభుత్వం బాధించిందని ,తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న నిర్బంధ కాలంలో ఎలాంటి వైద్య సౌకర్యం కల్పించలేదని ఆన్నారు. అతనిని మానసికంగా ఒత్తిడికి గురి చేసి ఆరోగ్యం పూర్తిగా క్షీణించి పోవడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన దుర్మార్గ పద్ధతులే కారణం అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య,క్రాంతి కుమార్,పులుసు సోమయ్య,రాములు,చీమల సోమయ్య,కూసు ఉప్పలయ,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి:

మానవ హక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబాకు విప్లవ జోహార్లు అని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సాయిబాబా చిత్ర పటానికి పూలమాలవేసి మాట్లాడుతూ.. సుమారు మూడున్నర దశాబ్దాల పాటు దళితుల, గిరిజనుల, ఆదివాసీల, మైనారిటీల హక్కుల కోసం పోరాడిన హక్కుల కార్యకర్త ప్రొఫెసర్ సాయిబాబా మరణం పీడిత ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. విద్యార్థి దశ నుంచే అంతరాలు లేని సమాజం కోసం నిరంతరం ప్రత్యక్షంగా, పరోక్షంగా పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టిఐ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, న్యూడెమోక్రసి సబ్ డివిజన్ నాయకులు పోలేబోయిన పెద్ద లింగయ్య, అరుణోదయ జిల్లా కమిటీ సభ్యులు తడకమళ్ల సంజీవ, సామా నర్సి రెడ్డి, వాడకల బయన్న, పోలేబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నవతెలంగాణ-చింతలపాలెం

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని బీఆర్ఎస్ మండల నాయకులు ఉసిరికాయల వెంకటేశ్వర్లు అన్నారు. దసరా పండగ సందర్భంగా మండల కేంద్రంలో జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంటులో విజేతలకు దాత ఉసిరికాయల సామ్రాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకట్ గౌడ్ గారి చేతుల మీదగా బహుమతులు ఇవ్వడం జరిగిందనిజై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మోర్తాల నాగిరెడ్డి అన్నారు. మొదటి బహుమతి జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ మల్లారెడ్డిగూడెం, రెండవ బహుమతి హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ మల్లారెడ్డిగూడెం, మూడవ బహుమతి అభయ ఆంజనేయ యూత్ వెల్లటూరు గ్రామం గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు సీనియర్ క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

వివాహ పరిచయ వేదికల ఏర్పాటు అభినందనీయం



- ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ తాడోజు శ్రీకాంత్ రాజ్

నవతెలంగాణ-సూర్యాపేట

వివాహ పరిచయ వేదికలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ తాడోజు శ్రీకాంత్ రాజ్ అన్నారు. ఆదివారం స్థానిక కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్ భవనంలో నాగవల్లి బ్రహ్మయ్య అధ్యక్షతన విశ్వకర్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేద వారికి ఇలాంటి వేదికలు ఉపయోగ పడుతాయాన్నారు. విశ్వ బ్రాహ్మణులు ఈ వివాహ వేదికను ఉపయోగించుకొని వివాహ సంబంధాలను కుదుర్చు కోవాలన్నారు. విశ్వకర్మ భవనాన్ని నిర్మాణం కోసం తన వంతుగా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు. ఎంతమంది విశ్వకర్మ నిరుపేద కుటుంబాలకైనా పెళ్లి సమయంలో తాళిబొట్టు, మెట్టెలు ఇవ్వడానికి తను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ కర్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అడ్లూరి రవీంద్ర చారి,వీర బ్రహ్మచారి, సీతారామాచారి, రంగు దిలీప్ కుమార్,బాణాల శ్రీనివాస్, లక్ష్మణ చారి,పర్వతం శ్రీధర్, పరిపూర్ణాచారి, ఆచారి,అనంతోజు శ్రీనివాస చారి పాల్గొన్నారు.

'విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పీడీఎస్‌యూ'



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పీడీఎస్‌యూ అని ఆ సంఘం పూర్వ, ప్రస్తుత విద్యార్థి నేతలు పేర్కొన్నారు. అక్టోబరు 24న ఓయూలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో జరిగే పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆత్మకూర్(ఎస్) మండలం ఏపూరు గ్రామంలో అర్ధ శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చేయాలని పోస్టర్‌ను ఆదివారం విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పీడీఎస్‌యూ నేతలు రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు పుప్పాల మల్లయ్య, బిక్షం, మాజీ నాయకులు కునుకుంట్ల సైదులు పాల్గొని మాట్లాడుతూ 70వ దశకంలో పీడీఎస్‌యూ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు శాస్త్రీయ విద్యాసాధనగా, సమానత్వ నూతన సమాజం లక్ష్యంగా అసమాన్య పోరాటాలు నిర్వహించింది. నిర్వహిస్తూనే ఉందన్నారు. నాటి పోరాట స్ఫూర్తితో నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే అర్ధ శతాబ్ద ఉత్సవ సభను జయప్రదం చేయాలని దీనికి పిడిఎస్యు పూర్వ మరియు ప్రస్తుత నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రస్తుత పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు కంచనపల్లి శ్రీను, మాజీ జిల్లా కార్యదర్శి వీరబోయిన లింగన్న, జిల్లా నాయకులు బోల్క పవన్, మద్దెల వేణు, చిత్తలూరి ఉదయ్, సుదగాని వెంకన్న, బండి రవి, పవన్, వెంకటేష్, ఉపేందర్,వంశీ, రహీం,ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా, దేవీనవరాత్రి ఉత్సవాలు


సూర్యాపేట

- శమిపూజలో పాల్గొన్న మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో దసరా పండుగ సంబురాలు ఘనంగా జరిగాయి. విజయదశమి పండుగ సందర్భంగా శనివారం వెంకటేశ్వర స్వామి దేవాలయంతో పాటు జమ్మిగడ్డలో శమిపూజ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొని జమ్మిగడ్డలో ఏర్పాటు చేసిన వేదికపై ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపి విజయదశమి విశిష్టతను వివరించారు. అదేవిధంగా టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

విజయదశమి పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో జరిగిన శమీ పూజలో పాల్గొన్న భక్తులకు రాంకో సిమెంట్ కంపెనీ డీలర్ తల్లాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుమారు 5 వేల మంధికి ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. రాంకో సిమెంట్ కంపెనీ తమ వ్యాపారాన్ని నిర్వహిస్తూనే ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత ప్రసాద వినియోగానికి సహకరించిన కంపెనీ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

అలాగే పట్టణంలోని 21వార్డు బీరవోలు యువ సేన, 35వ వార్డులో రంగినేని లక్ష్మణ్ రావు, 36వ వార్డు శ్రీనివాస్ కాలనీలో కల్లూరి మురళీకృష్ణ, గాలి సందీప్ ఆధ్వర్యంలలో కనకదుర్గమ్మ అమ్మవారిని పూరవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం సూర్యపేట మినీ ట్యాంక్ బండ్‌లో కనకదుర్గమ్మ అమ్మవారిని నిమజ్జనం చేశారు.

చిలుకూరు:కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బేతవోలు గ్రామంలో ఉన్న కనకదుర్గమ్మ దేవాలయంలో 9వ రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే కనకదుర్గమ్మ జాతర సందర్భంగా ప్రజలు అన్ని మతాలకు అతీతంగా జాతర నిర్వహించుకోవడం శుభసూచకంమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ రెమిడీయాల ఆనందరావు కాంగ్రెస్ మండల నాయకులు వనపర్తి రామారావు బేతవోలు పిఎసిఎస్ చైర్మన్ బజ్జూరి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలంలోని వివిధ గ్రామాల్లో దసరా వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజ నిర్వహించి అనంతరం జమ్మి పూజ కోసం తిరుమలగిరి పాతబస్తీలోని దుర్గామాత దేవత వద్ద జమ్మి వృక్షానికి, మరియు తిరుమల హిల్స్ లోని ముత్యాలమ్మ వద్ద గల జమ్మి వృక్షానికి ప్రజలు వివిధ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, దుంపల కృష్ణారెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, పేరాల వీరేష్, ధరావత్ జుమ్మిలాల్, కందుకూరి అంబేద్కర్ నాయకులు హీరూ నాయక్, రజనీకాంత్ రెడ్డి, గాదరబోయిన లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి బాబు, నరోత్తంరెడ్డి, ఆనగందుల మల్లేష్ పాల్గొన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌ల ఆధ్వర్యంలో తొండ, జలాలపురం వెలిశాల, మామిడాల, గుండెపురి తదితర గ్రామాల్లో దసరా వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. దసరా పండుగ సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్ ఐ సురేష్ గట్టి పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు.


తిరుమలగిరి

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని పాత గ్రామంలో నవరాత్రులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో విశేష పూజలు అందుకున్న దుర్గామాతను ఆదివారం తిరుమలగిరిలో పెద్ద ఎత్తున భజన కోలాటాలతో, మహిళల నృత్యలతో, అంగరంగ వైభవంగా అమ్మవారి శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అందరితో పాటు ఎస్ఐ సురేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, నాయకులు నరోత్తం రెడ్డి, మోడెపు సురేందర్, కందుకూరి బాబు, ఆనగందుల మల్లేష్, బర్ల వెంకన్న, త్రిశూల్ తదితర ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు, దళిత సంఘం నాయకులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.


కోదాడ టౌన్..

కోదాడటౌన్:దేవీ నవరాత్రుల ఉత్సవాలు ముగింపు సందర్భంగా కోదాడ పట్టణంలోని నయానగర్‌లో ఏర్పాటుచేసిన అమ్మవారి ఊరేగింపు ఆదివారం కనుల పండువగా సాగింది. ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, డప్పు వాయిద్యాల మధ్య యువకుల నృత్యాలతో పలు వీధుల్లో వైభవోపేతంగా కొనసాగింది.అంతకుముందు దేవీ నవరాత్రుల ఉత్సవాలు విజయవంతం చేసేందుకు కృషి చేసిన కమిటీ సభ్యులను, యువకులను ఘనంగా సన్మానించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మద్దిరాల:రాయల్ కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో మద్దిరాల మండల కేంద్రంలోని గ్రామంలో నవరాత్రులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో విశేష పూజలు అందుకున్న దుర్గామాతను ఆదివారం మద్దిరాలలో పెద్ద ఎత్తున భజన కోలాటాలతో, మహిళల నృత్యాలతో అంగరంగ వైభవంగా అమ్మవారి శోభయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో జయ జయ ధ్వానాలతో ప్రధాన వీధులన్నీ మారు మోగాయి.భక్తులు విశేష సంఖ్యలో శోభయాత్రను తిలకించి నేత్రానంద భరితులయ్యారు. దీనితో మండలంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మార్త కృష్ణమూర్తి, చామకూరి శ్రీనివాస్,యెల్లు అశోక్ రెడ్డి, నలమాస ఉపేందర్,బోలగాని యకస్వామి, నెల్లుట్ల రమేష్, కృష్ణ, రాజు, నవీన్, సాగర్, ఉదయ్, నటరాజ్, తన్నీరు ఉమేష్, భవాని దీక్ష పరులు బోలగాని ఉపేందర్, నితిన్ గణేష్, శివ, నాగరాజు, అనిల్, సాయి తేజ, గణేష్,రమణ, చైతన్యతదితర భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని వెంకటాపురం గ్రామం లోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి యూత్‌లోని గత కార్యవర్గం పదవి కాలం ముగిసినందున ఆదివారం నూతన అధ్యక్ష కార్యదర్శుల సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షుడుగా జక్కుల మహేష్, గౌరవ అధ్యక్షుడుగా కర్ణకంటి కృష్ణ, ఉపాధ్యక్షుడుగా జక్కుల శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బరిశెట్టి సతీష్, కార్యదర్శిగా జక్కులసాయి తేజ, కోశాధికారిగా కంబలపెల్లి మధు, సహాయ కార్యదర్శిగా వొల్లెం నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



వైన్స్ యజమానులపై కేసు నమోదు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 8 గంటలకే మద్యం దుకాణాలు తెరిచిన ఇద్దరు మద్యం వ్యాపారులపై పోలీసులు కేసు నమోదు చేశారు.పట్టించుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో తూగుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు.గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక పోలీసులు జోక్యం మద్యం షాపులను మూయించి నిబంధనలు ఉల్లంఘించిన యజమానులపై కేసు నమోదు చేశారు.





సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు వ్యతిరేక కరపత్రం విడుదల

నవతెలంగాణ-రామన్నపేట

పర్యావరణాన్ని దెబ్బతీసే, ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే అదాని అంబుజా కాలుష్య సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ ఈనెల 15 నిర్వహించి సదస్సు కరపత్రాన్ని శనివారం విజయదశమి వేడుకల సందర్భంగా అఖిలపక్ష నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రహదారి బంగ్లాలో నిర్వహించే సదస్సును అన్ని పార్టీల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 23న ఆధాని అంబుజా ఫ్యాక్టరీ నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలందరూ చైతన్యవంతులై అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కాలుష్య కారక అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పితే ఈ ప్రాంతమంతా దుమ్ముధూళి దట్టమైన పొగ పొల్యూషన్లతో ప్రజల ప్రాణాలు కోల్పోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైపోర్ట్, లాజిస్టిక్ పార్కు పేరుతో కంపెనీ ఏర్పాటు చేస్తామని అదాని యాజమాన్యం రైతులను మోసం చేసి సుమారు 460 ఎకరాల భూమిని కొనుగోలు చేసిందని అన్నారు. ఫ్యాక్టరీని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయకుండా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచులు గోదాసు శిరీష పృథ్వీరాజ్, నకిరేకంటి మొగులయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, సాల్వేర్ అశోక్, జెల్లా వెంకటేశం, కందులహనుమంతు, మిర్యాల మల్లేష్, గరిక సత్యనారాయణ, గొరిగే నర్సింహ, గోలుసుల ప్రసాద్, మునుకుంట్లలెనిన్, గొరిగే మల్లేష్, బొడ్డు సురేందర్‌రావు, భావండ్లపల్లి బాలరాజు, ఈతాపుల రాజు పాల్గొన్నారు.



జర్నలిస్టు బృందాన్ని సత్కరించిన ఉత్సవకమిటీ సభ్యులు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలోని రామాలయం వద్ద కొలువుదీరిన దేవిశ్రీ నవరాత్రిఉత్సవాల దుర్గమాత అమ్మవారి వద్ద రాజాపేట మండలజర్నలిస్టు అసోసియేషన్ సభ్యులను నిర్వాహకులు సత్కరించారు.వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు బల్ల యాదేశ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పుట్టబత్తిని మల్లికార్జున్, విగ్రహదాత కటకం వెంకటేష్ ఆధ్వర్యంలో కంకణా ధారణ భక్తులు, నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, కోశాధికారి కనుకుంట్ల శేఖర్, ప్రెస్ ఫొటోగ్రాఫర్, జర్నలిస్టు బీర్రు శ్రీనివాసులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

సిమెంట్‌పరిశ్రమను ఏర్పాటును ఆపాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటలో నెలకొల్పాలనుకుంటున్న ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును ఆపాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంలకు అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో వారిని కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ డ్రైపోర్టు పేరుతో భూములు కొనుగోలు చేసి కాలుష్య ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు ప్రయత్నాలు చేస్తున్నారని, సిమెంట్ పరిశ్రమ మూలంగా ప్రజా ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిలే ప్రమాదం ఉన్నదని, పంటలు, జీవ జంతుజాలం మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, భవిష్యత్ తరాలు ఇబ్బందులు ఎదుర్కొంటాయని ఎవరు తెలిపారు. పరిశ్రమ ఏర్పాటు నిలుపుదల చేయుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ప్రజల పక్షానే నిలబడతామని, ప్రజల వాదనకే మా మద్దతు ఎప్పుడు ఉంటుందని, ప్రజాభిప్రాయ సేకరణలో అందరూ వ్యతిరేకించాలని వారు సూచించినట్లు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, పర్యావరణ పరిరక్షణవేదిక మండల కన్వీనర్ జల్లెలపెంటయ్య, కోకన్వీనర్ ఎండి.రెహన్, కాంగ్రెస్ నాయకులు పూసబాలకృష్ణ, గోదాసు పృథ్వీరాజ్, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు నర్సింహ, టీడీపీ, నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు ఫజల్‌బేగ్, నాయకులు గురజాలఅంజిరెడ్డి, మామిడి వెంకట్ రెడ్డి, మహమ్మద్ జమీరుద్దీన్, నాసర్, భావండ్లపల్లి బాలరాజు, ఎర్రరమేష్, ఎర్రశేఖర్, గోపగోని సహదేవ్ తదితరులు ఉన్నారు.





మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రంలోని రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన దేవిశ్రీ నవరాత్రి ఉత్సవాల దుర్గామాత అమ్మవారి వద్ద ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత దసరా పండుగ పురస్కరించుకొని శనివారం వడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సమ్మ కేదార్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మధుసూదనాచారికి శుభాకాంక్షలు తెలిపిన చింతల

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

శాసనమండలి ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించిన మాజీ శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదన చారికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వైపు బారులు దీరిన వాహనాలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దసరా పండుగకు హైదరాబాద్ నుండి తెలంగాణ జిల్లాలకు ఆంధ్రకు వాహనాలు తరలి వెళ్లడంతో ఆదివారం సాయంత్రమే తిరుగు ప్రయాణం హైదరాబాద్ వైపు భారీగా వాహనాలు వెళుతున్నాయి. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా నుండి చౌటుప్పల్ పట్టణకేంద్రం వరకు భారీగా వాహనాలు హైదరాబాద్ వైపు తిరుగు ప్రయాణం ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమైనాయి.ట్రాఫిక్ రద్దీ సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగే అవకాశాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు.



దసరా సెలవులు సోమవారం సాయంత్రంతో ముగియడంతో మంగళవారం నుంచి పాఠశాలలు పున ప్రారంభమవుతున్నాయి.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- బాలునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

బైకు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి, బాలునికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ముద్దాపురం గ్రామ పరిధిలోని కొడమర్లబావి వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఆదివారం ఎస్సై యుగంధర్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ముద్దాపురం గ్రామ పరిధిలోని కొడమర్లబావికి చెందిన సూది నర్సిరెడ్డి(52) గున్నాల రక్షిత్‌రెడ్డిలను వేములకొండ నుండి మోత్కూర్ వైపు బైక్‌పై వెళ్తున్న వ్యక్తి అతివేగంగా బైక్ నడిపి ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూది నర్సిరెడ్డిని, రక్షిత్ రెడ్డిలను చికిత్స నిమిత్తం హైదారాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా నర్సిరెడ్డి మృతి చెందాడు.రక్షిత్‌రెడ్డికి చికిత్స అందిస్తున్నారు.బాధితుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బీసీ కులగణన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

నవతెలంగాణ-రాజపేట

కులగణన సర్వే ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన రాజపేటలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాడానికి రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్18ను విడుదల చేస్తూ సమగ్ర కులగణనను ప్రణాళిక శాఖ (ప్లానింగ్ డిపార్టుమెంట్) ద్వారా 60 రోజుల్లో చేపట్టాలని జీవోలో స్పష్టంగా పేర్కొందన్నారు.కాగా కులగణనపై సీఎం రేవంత్‌రెడ్డి జీవో విడుదల చేయడం పట్ల బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు . బీసీల ఆకాంక్షలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల యావత్ బీసీ సమాజం స్వాగతిస్తుందన్నారు.



అంజయ్యస్వామి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం వద్ద శనివారం ఐబీఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ చైర్మెన్ కైలాసపురం ఆలయ వ్యవస్థాపకులు అర్చక స్వాములు దాత సేవలో ముందుండే అంజయ్య స్వామి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.రాజపేట మఠంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి తమకు ఇలవేల్పని అంజయ్యస్వామి చెప్పారు.సందర్భంగా పలువురు శాలువాతో సత్కరించి మిఠాయి అందజేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా సత్కరించి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జీ.ఎన్.సాయిబాబాకు నివాళులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రొఫెసర్ జీ. ఎన్.సాయిబాబా శనివారం రాత్రి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ తుదిశ్వాస విడవడంతో ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఇరు పార్టీల ఆధ్వర్యంలో రైల్వే గేట్ వద్ద చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లేపు అడవయ్య, పీవైఎల్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడికుమార్, నేరేడు స్వామి, చిరబోయినకొమురయ్య,చింతకిందిసత్యనారాయణ, సాదుల శ్రీకాంత్, ఎలగందుల సిద్దులు, శివరాత్రి భిక్షపతి పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి సంబురాలు



ఆలేరులో..

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పురపాలకకేంద్రంలో పురపాలకసంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ సంఘం సభ్యులతో శనివారంజమ్మి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.విజయదశమి సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన రావణ సంహార కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్ అర్బన్ బ్యాంక్ చైర్మెన్ తడక రమేశ్, బీజేపీ జిల్లా కార్యదర్శి అన్న శివ,తడక గౌరీశంకర్, మాకు తల వెంకటేష్, సూర్యపల్లి రమేశ్,అయ్యప్పస్వామి భక్తి సమాజం సభ్యులు రంగాపురం వెంకటేష్, దోర్నాల గణేష్, శెట్టి శ్రీనివాస్, పగిడిమర్రిరాజు, మధ్యలమదేవి దేవస్థానం మధ్య నిర్వహించిన కార్యక్రమంలో రావణ సంహారానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు విద్య సత్యనారాయణతో పాటు మున్సిపల్ చైర్మెన్ విజయలక్ష్మీ శ్రీనివాస్,ఆలయ అధ్యక్షుడు సురేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

రాజాపేట: రాజపేట మండలంలో దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండే పండుగ వాతావరణం నెలకొంది.ఒకరికొకరు జమ్మిని పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాజపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఎప్పటిలాగే షమీ వృక్షపూజను ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్‌శర్మ నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రస్ట్,అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీతోపాటు పరిధిలోని తంగడపల్లి, లింగోజిగూడెం, లక్కారం, తాళ్లసింగారం, లింగారెడ్డిగూడెం గ్రామాల్లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణకేంద్రంలోని దొరవారి ఇంటి దగ్గర కచ్చీరు ఆవరణలో నిర్వహించిన శమిపూజ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

దుర్గాదేవికి పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మెన్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రతిష్ఠించిన శ్రీ దుర్గాదేవి అమ్మవారికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు- సంధ్య దంపతులు వడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తులశ్రీశైలంగౌడ్, బొబ్బిళ్లమురళి, మొగుదాల రమేశ్‌గౌడ్, గుజ్జులసురేందర్‌రెడ్డి, మునుకుంట్ల సత్య నారాయణగౌడ్, మహిళలు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

భువనగిరికలెక్టరేట్: విజయదశమి పర్వదిన సందర్భంగా గ్రామలలో ఘనంగా దసరా వేడుకలు నిర్వహించారు.ఉదయం 4 గంటల నుంచి పండుగ సందడి నెలకొంది. ప్రధాని ఆలయాల వద్ద తెల్లవారి జామున నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా దుర్గామాతకు అభిషేకం, ప్రసాద పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం దేవాలయాల నందు వాహనాలకు వాహన పూజ నిర్వహించారు. సాయంత్రం అందరూ జమ్మి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించి, జమ్మి ఆకుతో శుభాకాంక్షలు పలువురు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు నరాల నిర్మల వెంకటస్వామియాదవ్, మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య భువనగిరి, చందుపట్ల బ్యాంక్ చైర్మెన్లు పరమేశ్వర్‌రెడ్డి, మందడి లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ చైర్మెన్లు ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్‌యాదవ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మాజీ సర్పంచ్ ఎద్దునురి ప్రేమలత మల్లేశం, మాజీ ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సిల్వేరు పుష్ప ఎల్లయ్య, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎల్మేటి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, టీడీపీ మండల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్‌యాదవ్ , మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు మండలకేంద్రంలో శ్రీ కనకదుర్గ ఆలయంవద్ద, పట్టణంలోని పలుచోట్ల గురువారం రాత్రి నిర్వహించబడ్డ సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా అత్యుత్తమంగా తీర్చిదిద్ది ఆడిన మహిళలల బతుకమ్మలకు ఎంపిక చేశారు.ప్రథమ పుట్ట రేణుక,ద్వితీయబహుమతి బీజన లక్ష్మి, తృతీయ గోట్టి పాములు ధనలక్ష్మి ,బహుమతులు మరియు కన్సోలేషన్ బహుమతులు, బతుకమ్మ సంస్కృతి,. పాటలు పాడినటువంటి మహిళలకు మొత్తం 52 మందికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య శ్రీ కనకదుర్గ దేవాలయం చైర్మెన్ కొలుపుల హరినాథ్, వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష,న్యాయ నిర్ణయితలు చింతకింది మల్లయ్య,. ఎలగందుల ఉమా రుషి, చింతకింది రామానుజన్, పడగల రాములు,గార్లపాటి శ్రీనివాస్ ,మల్లెల శ్రీకాంత్, రాజు, టింకు పట్టణ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలేరు మండల కేంద్రంలో, మండలంలోని బహదూర్‌పేట , సాయి గూడెం, గుండ్లగూడెం, పటేల్ గూడెం, శ్రీనివాసా పురం, కొలనుపాక, రాఘవపురం ,బై రామనగరం, టంగుటూరు ,శారాజి పేట, గుండ్ల గూడెం,మందనపల్లి, తూర్పుగూడెం, కొల్లూరు, గొలనుకొండ, శివలాల్ తండా, కంది గడ్డ తండా, వివిధ గ్రామాలలో దసరా పండగ సందర్భంగా యువజన సంఘాలు, దేవాలయాల కమిటీలు, దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ముందుగా దుర్గాబాత పూజ యజ్ఞం, పూజ జమ్మి పూజ నిర్వహించారు.ఆలేరు ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, పాడీ పంటలు సుభిక్షంగా ఉండాలని దుర్గామాతను కోరుకున్నట్లు దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

పట్టణంలో శ్రీ కనకదుర్గ ఆలయం వద్ద, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. కనకదుర్గా ఆలయం వద్ద రావణ దిష్టిబొమ్మను అపాసులతో దగ్ధం చేశారు శ్రీ గోదాదేవి లక్ష్మీదేవి సహిత రంగనాయక ఆలయం నుండి ఉత్సవమూర్తులను, ఆలయం నుండి పట్టణంలో తిరువీధు లలో ఊరేగింపుగా తీసుకువెళ్లి పాత గ్రామపంచాయతీ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్, బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు బెతి రాములు, మున్నూరు కాపు సంఘం సభ్యులు పోరెడ్డి శ్రీనివాస్, ఎలగల అంజయ్య, ఎలుగల స్వామి, పత్తి రాములు, పగడాల రాంబాబు, చిరిగే శ్రీనివాసు, యేలుగల కుమారస్వామి,పోరెడ్డి ప్రసాద్, ఎలుగల చందర్, పోరెడ్డిసుభాష్, ఎస్ మహేందర్, జూల శ్రీధర్, తోట రాము, చిరిగే కృష్ణయ్య, అల్లంబుజలింగం, అప్పలచందు, బాలరాజు,ఎం బాలరాజు,వెంకటేశు పట్టణ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆలేరులో...



చౌటుప్పల్‌లో..

వైన్‌షాపుల యజమానులపై కేసులు నమోదు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ పట్టణంలో శ్రీ సాయివైన్స్, సాయి దుర్గ వైన్స్, ఎస్వీఆర్ వైన్స్, ఎస్వీ వైన్స్ యజమానులపై కేసులు నమోదు చేశామని చౌటుప్పల్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ శనివారం తెలిపారు.4 వైన్స్ షాపుల యజమానులు దసరా పండగ రోజు ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా షాపులను తీయాల్సిన సమయానికి కన్న ముందే షాపులు తెరిచి మద్యం విక్రయిస్తుండగా పోలీసులు వైన్స్ యాజమానులు, క్యాషియర్లపై కేసులు నమోదు చేశారు.



స్నేహితురాలికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామానికి చెందిన గౌతమి భర్త సుధాకర్ ఇటీవల మృతి చెందాడు. దీంతో పెద కుటుంబానికి చెందిన గౌతమి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు ఆమెతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు. చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్ 2007-08 ఎస్‌ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆమె స్నేహితులు సేకరించిన రూ.35 వేల నగదును ఆదివారం గౌతమికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాలశివకుమార్, బంధారపు సరేష్, శివ, కుమారస్వామి, ఏళ్ళమాదవి, కునూరు నర్మద, సాగర్ల అనిత, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



పేగుల్లో గాంగ్రీస్ ప్రాణాంతకం

- రోగి ప్రాణాలను కాపాడిన యశోదా హాస్పిటల్ వైద్యబృందం
- యశోద హాస్పిటల్ డాక్టర్ సాయిబాబు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

చిన్న పేగులో గాంగ్రీన్...దీన్నే వైద్య పరిభాషలో బవెల్‌ఇన్‌ఫార్క్ షన్ అంటారని పేగులో రక్త ప్రసరణ సరిగ్గా జరగకపోవడంవల్ల ఈ పరిస్థితి తలెత్తడం వల్ల తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ సోకుతున్న నేపథ్యంలో కొన్ని కేసుల్లో ఇది మలమూత్రాదుల స్తంభనకు మాత్రమే కాక మల్టిపుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు కూడా దారి తీస్తుందని హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సర్జన్ డాక్టర్ సాయిబాబు అన్నారు.ఆయన ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.సరైన సమయంలో సరైన చికిత్స అందకపోతే రోగి ప్రాణాలు పోయే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ వ్యాధికి సంబంధించి ఇంటెస్టినల్ గాంగ్రీన్ పెర్ఫొరేషన్ పెరిటోనిటిస్- సివియెల్ సెప్సిస్‌తో బాధపడుతున్న నల్లగొండ పట్టణానికి చెందిన వెంకట్‌రెడ్డి 51 సంవత్సరాల ఓ వ్యక్తిని యశోద హాస్పిటల్ అత్యంత క్లిష్టమైన పరిస్థితిలో ఎమర్జెన్సీ కేర్‌కు తీసుకొచ్చినట్లు తెలిపారు.అప్పటికి ఉన్న స్థితిలో మల్టీపుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్ ద్వారా ఆ వ్యక్తికి ఏ క్షణానైనా మరణం సంభవించవచ్చనే పరిస్థితిలో రోగికి అత్యాధునిక శస్త్ర చికిత్స చేసి, ఐసీయూకు తరలించి, వెంటిలేటర్ సపోర్ట్ ఇస్తూ, డయాలసిస్ చేస్తూ అత్యవసర సేవల విభాగంలో అత్యంత శ్రద్ధతో వైద్యం చేసి ప్రాణాలు కాపాడినట్లు తెలిపారు. మల్టీ డిసిప్లినరీ సమర్థులైన వైద్యులబృందం ఇటువంటి అత్యవసర పరిస్థితుల్లో ఆ రోగికి శస్త్ర చికిత్స చేసి, అనంతరం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో అత్యాధునిక వైద్యసేవల్ని అందించి, రోగి ప్రాణాలను కాపాడినట్లు పేర్కొన్నారు.రోగికి చిన్న పేగు ఆపరేషన్ తర్వాత ఐసీయూకు తరలించి వెంటిలేటర్ అమర్చి, డయాలసిస్ చేస్తూ మల్టిపుల్ డిసిప్లినరీ వైద్య సేవల్ని అందించి అతని ప్రాణాలను నిలబెట్టి రోగి ఆరోగ్యం చక్కబడ్డాక ఆసుపత్రినుండి డిశ్చార్జ్ చేశామన్నారు.నిపుణులైన యశోద ఆస్పత్రి వైద్యబృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు, అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు కూడా మరో చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు.హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోద ఆస్పత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదవైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోదుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరింత సమాచారం కోసం ఎ.వాసుకిరణ్‌రెడ్డిని 9705771230/9949998378 సంప్రదించాలని సూచించారు.



రమనేశ్వరంలో మంత్రి సురేఖ పూజలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో రమనేశ్వరంలో విజయదశమి సందర్భంగా శివశక్తి శిరిడి సాయి అనుగ్రహ మహాపీఠంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేకపూజలు నిర్వహి ంచారు. విజయ దశమి సందర్భంగా మహాపీఠంలో 1023 పంచలోహ శ్రీ చక్రాల మహాలయం ను మహర్షి ఆధ్వర్యంలో మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఆలయంలోని తొమ్మిది అడుగుల శ్రీ చక్రంతో పాటు 1023 శ్రీ చక్రాల దర్శనం చేసుకొని, శ్రీ బాలా త్రిపుర సుందరి శ్రీ చక్రానికి అభిషేకం చేశారు. అనంతరం బంగారు శివలింగ ఆలయంలో బంగారు శివలింగానికి అభిషేకం నిర్వహించారు.వందరోజుల అతి స్వల్ప సమయంలో 1023 పంచలోహ శ్రీ చక్రాల ప్రతిష్ట చేయడం అత్యంత ఆశ్చర్యకరమని, ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని మహర్షి మంత్రి అభినందిస్తూ దైవికశక్తిని కొనియాడారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు రాష్ట్ర నాలుమూలల నుంచి పెద్దఎత్తున పాల్గొన్నారు.



శ్రీలక్ష్మి ఏజెన్సీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని పన్నాల గూడెంలో గుంటి జీవన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ ఏజెన్సీస్ దుకాణాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఐ లచ్చిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

వాసవినగర్ యూత్ ఆధ్వర్యంలో వాసవినగర్ లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద ఆదివారం నకిరేకల్ ఎస్సై లచ్చిరెడ్డి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గోలి పద్మ, బెంజారపుజానకిరామ్, ముకేశ్, సంతోష్, లింగారెడ్డి,సాత్విక్, యశ్వంత్, వికాస్ పాల్గొన్నారు.



ఉర్సు ఉత్సవాల గోడపత్రిక విడుదల

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సమీపంలో గల హజరత్ సయ్యద్ లతీఫ్ షా ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలకు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నట్లు నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉర్సు ఉత్సవాలకు సంబంధించి ఆదివారం ఉర్సు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈనెల 17 నుంచి జరిగే ఉర్సు ఉత్సవాలలో ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లోటుపాట్లు లేకుండా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని దర్గా కమిటీని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నవీన్ గౌడ్, ఇబ్రహీం, సయ్యద్ సమద్, మరియు ఉర్సు కమిటీ సభ్యులు ఇంతియాజ్ హుస్సేన్ చాన్‌భాయ్,జియా, సయ్యద్ ఇర్ఫాన్, ఇనందర్ ముతవల్లీలు సయ్యద్ సమీవుల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఉల్లాఖాద్రి, సల్మాన్ ఖాద్రి, సయ్యద్ ఉబేద్ ఖాద్రి, తబరేజ్ ఖాద్రి తదితరులు దర్గా కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన కర్నాటి యాదయ్యకు శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కృషితో మంజూరైన రూ.60 వేల చెక్కును ఆదివారం సీపీఐ(ఎం) నాయకులు యాదయ్యకు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో పుట్టపాక గ్రామ శాఖ కార్యదర్శి పిట్ట రాములు,మాజీ ఉపసర్పంచ్ వర్కాలచంద్రశేఖర్,మండల కమిటీసభ్యులు ఐతరాజుగాలయ్య మాజీ వార్డుసభ్యులు కొత్త శ్రీకాంత్,డీవైఎఫ్ఐ నాయకులు దొంతగాని అమరేందర్,గాజుల అంజయ్య, పంకర్ల యాదయ్య,నడికూడి నర్సింహ, బోయిని మల్లేష్,కర్నాటి కిరణ్ పాల్గొన్నారు.

పేదల ఇండ్ల నిర్మాణ పథకానికి ఇందిరమ్మ కమిటీలు

- గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిల్లో ఏర్పాటు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలల, వార్డు స్థాయి, 1751 గ్రామపంచాయతీలో కమిటీలు ఏర్పాటు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఇందిరమ్మ ఇండ్లపథకం కింద పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థికసహాయం అందించే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు మొదలుపెట్టింది.ఇందులో భాగంగా 11వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది.గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో ఇవి ఏర్పాటు చేయాలని ఉత్తర్వులో పేర్కొంది. కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం శనివారం (11 తేదీ) వరకు కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది.ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సాయం పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలచొప్పున ఆర్థికసాయం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు అధికారులతో సమన్వయం చేసుకుని లబ్దిదారులకు అవగాహన కల్పిస్తాయి.

గ్రామ పంచాయతీ స్థాయి కమిటీలు...

సర్పంచ్ లేదా ప్రత్యేకాధికారి చైర్మెన్‌గా పంచాయతీ కార్యదర్శి కన్వీనర్ ఉంటారు.స్వయంసహాయక సంఘాల నుంచి ఇద్దరు, ముగ్గురుస్థానికులు సభ్యులుగా ఉండాలని ప్రభుత్వం పేర్కొంది. ముగ్గురు స్థానికుల్లో వెనుకబడిన తరతుల (బీసీ) నుంచి దళిత, గిరిజన (ఎస్సీ, ఎస్టీ)వర్గాల నుంచి ఒకరు చొప్పున ఉండాలని స్పష్టంచేసింది.మున్సిపల్ వార్డు స్థాయి కమిటీలో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మెన్‌గా, వార్డు అధికారి కన్వీనర్‌గా ఉంటారు. స్వయం సహాయక సంఘాల నుంచి ఇద్దరు, ముగ్గురు స్థానికులు సభ్యులుగా వ్యవహరిస్తారు.ఇందులోనూ స్థానికుల్లో ఒకరు బీసీ, ఒకరు ఎస్సీ/ఎస్టీ వర్గాల నుంచి ఉండాలనే నిబంధన పేర్కొంది.ఈ కమిటీల కోసం పేర్లు పంపించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలలో, వార్డు స్థాయి కమిటీలు

ఉమ్మడి నల్లగొండ జిల్లా అయినా నల్లగొండ, సూర్యాపేట, భువనగిరియాదాద్రి జిల్లాలలో 19 మున్సిపాలిటీలో వార్డులవారీగా ఇందిరమ్మ కమిటీలనుఏర్పాటు చేస్తున్నారు. ఇందులో నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, చండూరు, చిట్యాల, దేవరకొండ,నాగార్జునసాగర్, హాలియా మున్సిపాలిటీ వార్డుల వారీగా కమిటీలు ఏర్పాటు జరుగుతుంది. సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ,హుజూర్‌నగర్ నేరేడుచర్ల,తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి.భువనగిరి యాదాద్రి జిల్లాలో యాదగిరిగుట్ట, భువనగిరి చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి,మోత్కూర్, ఆలేరు, తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి.

1751 గ్రామపంచాయతీలో కమిటీలు ఏర్పాటు



ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా 1740 గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు.ఇందులో నల్లగొండ జిల్లాలో 31 మండలాల్లో 844, సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 486 గ్రామపంచాయతీ,, భువనగిరి యాదాద్రి జిల్లాలో 17 మండలాలలో 421 గ్రామపంచాయతీలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు.

నేడు 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో గుర్తించిన 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితులలో సోమవారం 14వ తేదీ నాటికి ప్రారంభించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు.ఆదివారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయమై జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వానకాలం పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నల్గొండ జిల్లాలో (375) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని ,అయితే మొదటి విడుతన (325) కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేసి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు.గతంలో నిర్దేశించిన మేరకు సోమవారం లోగా సాయంత్రంలోగా (325) కు (325) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితులలో ప్రారంభించాలని ఆదేశించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గన్నీ బ్యాగులతో పాటు, అవసరమైన టార్పాలిన్లు 4 తూకం కొలిచే యంత్రాలు,(2) తేమ కొలిచే యంత్రాలు, రైతులు వేచి ఉండేందుకు టెంట్, కుర్చీలు, తాగునీరు,విద్యుత్ సరఫరా వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.ఈ విషయంలో ఆర్డీవోలు, మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ ప్రత్యేకించి చొరవ తీసుకోవాలని కోరారు.ఆదివారం నాటికి అన్ని మండల కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు పూర్తి కావాలని, సోమవారం సాయంత్రం లోపు అన్ని చోట్ల ధాన్యం కొనుగోలుకేంద్రాలతో పాటు, కొనుగోళ్ళు సైతం ప్రారంభించాలని చెప్పారు.రాష్ట్ర రోడ్లు భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇదివరకే నల్గొండ సమీపంలోని ఆర్జాల వావి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారన్నారు.ఆర్జాలబావి కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 100 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, ఆర్‌డీఓ లు,తహసీల్దార్లు,డీపీఎంలు, ఏపీఎంలు, సహకార శాఖ అసిస్టెంట్ సబ్‌రిజిస్ట్రార్లు,మార్కెటింగ్,వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

విజయదశమి వేడుకలు మిర్యాలగూడ డివిజన్లో ఘనంగా నిర్వహించుకున్నారు. సాయంత్రం పట్టణంలోని ఎన్‌ఎస్పి క్యాంప్ మైదానం రావణాసుని కటౌట్‌ను దహనం చేశారు. రామచంద్రగూడ వద్ద ఉన్న కనకదుర్గ దుర్గా దేవాలయంలో జమ్మి చెట్టు ఏర్పాటు చేశారు. ఎ దసరా పండుగ సందర్భంగా మతసామరస్యం కాపాడే విధంగా ముస్లిం సోదరులకు మంచినీరు అందించి ప్రజల దాహార్తిని తీర్చారు. ఎన్‌ఎస్పి క్యాంపు లో జరిగిన రావణాసుర దహనంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై నియోజవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీల నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, ఎడవల్లి శ్రీనివాసరెడ్డి, పురుషోత్తం రెడ్డి, సంతోష్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు పాల్గొన్నారు.

వీధిలైట్లు మంజూరు పట్ల ఎంపీ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నిధులతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సహకారంతో 30 వీధి దీపాలు మంజూరు చేయడం పట్ల గ్రామ సింగిల్ విండో మాజీ వైస్‌చైర్మెన్ ఎల్లాంల జంగయ్యయాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సాయంత్రం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో విధి దీపాలను గ్రామపంచాయతీకి హ్యాండ్ ఓవర్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మట్ట బాలకిషన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బత్తిని నరేష్ గౌడ్ వెంకటేశ్ యాదవ్, స్వరూపంగా వెంకటేష్, ఎల్లాంల స్వామి, కంబాలపల్లి రఘు, కమ్మరపల్లి వెంకటేశం, స్వరూపంగా నరసింహ బబ్బురు వెంకటేశం బండి మహేష్,ఏడుమాకల దానయ్య ఎల్లాంల దానయ్య, బీసబోయిన వంశీ, మట్ట కాటన్‌గౌడ్, పబ్బతి శ్రీను పాల్గొన్నారు.

చింతకింది వెంకటేశ్వర్లు సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని చేనేత కార్మికుల వృద్ధి కోసం కృషి చేసిన చింతకింది వెంకటేశ్వర సేవలు చిరస్మరణీయమని చేనేత సహకార సంఘం కార్యదర్శి ఎలగందుల రామరుషి అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం సిల్క్ నగర్ చేనేత సంఘం కార్యాలయం వద్ద చింతకింది వెంకటేశ్వర్లు నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి చేనేత కార్మికులు నివాళులర్పించారు.చేనేత సహకార సంఘం కార్యదర్శి ఎలగందుల రామఋషి పద్మశాలిల ఐక్యతకోసం అనునిత్యం పాటుపడుతూ ఎవరికి సమస్య వచ్చిన నేనున్నానంటూ ధైర్యాన్నిచ్చే వెంకటేశ్వర్లు నేడు లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు.చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా వరుసగా మూడుసార్లు గెలిచి, సంక్షేమ పథకాలను చేనేత కార్మికులకు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అంకం మల్లేశం, రేగోటి వెంకటేష్,గుజ్జ పద్మ, రచ్చ సత్యనారాయణ, పట్టణ పద్మశాలి అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, చింతకింది రామానుజం, గుజ్జ అశోక్, నారాయణ సిద్ధులు, సుదర్శన్, తెలంగాణ భాషోద్యమ కన్వీనర్ చింతకింది కృష్ణ, చింతకింది సిద్దులు పాల్గొన్నారు.

అమెరికాలో శాస్త్రవేత్తగా మారిన అడ్డగూడూర్ తేజం

నవతెలంగాణ-అడ్డగూడూరు



తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా, అడ్డగూడూరు మండలకేంద్రానికి చెందిన వెంకటయ్య, లక్ష్మి పెద్ద కుమారుడు చిన్నపాక సోమయ్య,చిన్నతనం నుంచి మేకలు, పశువులను కాస్తూ, వారి బైండ్ల కులవృత్తిగా పండగలు చేసుకునే జీవన విధానంలో పెరిగారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యారంభం చేసి, పండగలు చేసుకుంటూనే పదో తరగతి వరకు తన చదువును పూర్తిచేశారు.ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, సమయం దొరకకపోయినా పశువులను, మేకలను కాస్తూనే తన విద్యాభ్యాస్యాన్ని కొనసాగించారు.అనంతరం, రాష్ట్ర వ్యాప్తంగా పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై అనంతపురం జిల్లా కోడిగెనహళ్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల (APRJC) లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన సోమయ్య గారు, కర్నూలులోని సిల్వర్ జూబిలీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (SJGC) బీఎస్సీ బయోకెమిస్ట్రీలో డిగ్రీ పొందారు. .ఆ తరువాత దేశ వ్యాప్తంగా పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అనిమల్ బయోటెక్నాలజీలో మాస్టర్స్ డిగ్రీ పొందిన తర్వాత, IIT గువాహటిలో డాక్టరేట పూర్తి చేశారు. మరియు ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన ప్రముఖ విశ్వవిద్యాలయలలో ఉత్తీర్ణులై అమెరికాలోని ఇల్లినాయిస్ యూనివర్సిటీ, పిట్స్‌బర్గ్ యూనివర్సిటీ, టెక్సాస్ సౌత్‌వెస్ట్రన్ మెడికల్ సెంటర్, డల్లాస్ యూనివర్సిటీల్లో పోస్ట్‌డాక్టరల్ రీసెర్చ్ అసోసియేట్‌గా(Postdoctoral Research Associate) పరిశోధనలు కొనసాగించారు. ప్రస్తుతం ఆయన వర్జీనియా విశ్వవిద్యాలయంలో స్టెం సెల్స్ మరియు క్యాన్సర్ బయాలజీ (Stem cells and Cancer Biology) పరిశోధనల్లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. ఆయన చేసిన ఫ్లిన పరిశోధన ద్వారా క్యాన్సర్ రోగుల చికిత్సలో సాహకరించగలిగారు. శాస్త్రవేత్తగా తన ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం, త్వరలో ప్రొఫెసర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించబోతున్నారు. చిన్ననాటి పేదరికం నుంచి ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తగా ఎదిగిన ఈ స్ఫూర్తిదాయక వ్యక్తి, తెలుగు ప్రజలకే కాకుండా దేశానికీ గర్వకారణంగా నిలిచారు.

అనాథ పిల్లలకు ఆహారం అందజేసిన పుల్లూరు ఉపేందర్

నవతెలంగాణ-రాజపేట

లయన్స్ డిస్ట్రిక్ట్ 320డీ రీజియన్ చైర్మ్‌పర్సన్ పుల్లూరు ఉపేందర్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు దసరా పండుగను అమ్మ జ్యోతి ఫౌండేషన్ అనాథ శరణాలయంలో పిల్లలతో జరుపుకున్నారు. ఫౌండేషన్ అవసరాలకు సహకరిస్తూ క్లబ్ తరపున 10,000 విలువైన కిరాణా సామగ్రిని విరాళంగా అందించి వారితో సంతోషంగా గడిపారు. పిల్లలతో విలువైన సమయాన్ని గడపడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మిఠాయిలు పంచి, వారి ముఖాల్లోని స్వచ్ఛమైన ఆనందాన్ని చూసి తమలో ఆనందాన్ని నింపుకున్నారు. ఉపేందర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రేమ అనేది ప్రతి మనిషికి, ప్రతి జీవికి ప్రాథమిక అవసరమన్నారు.అది కోల్పోయిన వారికి, జీవితం ముఖ్యంగా సవాలుగా ఉంటుందన్నారు. దసరా శుభ సందర్భంగా అమ్మ జ్యోతి ఫౌండేషన్ పట్ల క్లబ్ చూపిన సేవ,సంఘీభావానికి క్లబ్ చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలకు దుర్గామాత ఆశీస్సులు అందరికీ ఉండాలని అమ్మ జ్యోతి ఫౌండేషన్ నిర్వాహకులు కోరుకుంటు, కృతజ్ఞతలు చెప్పారు.ఈ వేడుకల్లో లయన్ ఉపేందర్ పుల్లూరి, లయన్ అనంత కృష్ణ, లయన్ సంతోష్ జువ్వాడి పాల్గొన్నారు.

కులాల మధ్య వివక్ష వద్దు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

30 లక్షల మంది పైగా ఉన్న మాలలు, మాలల అనుబంధ కులాలు ఉన్నాయన్న వాస్తవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించాలని, ఎస్సీ కులాల మధ్య వివక్ష చూపించవద్దని ఎస్సీ వర్గీకరణ పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు ఎర్రమళ్ళ రాములు అన్నారు. ఆదివారం స్థానిక మాలల కమ్యూనిటీ కార్యాలయంలో జరిగిన చర్చ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2011 జనాభా లెక్కలు కాకుండా తెలంగాణ ఏర్పడిన నాటి నుండి లెక్కలు సేకరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కాదు అని, ముఖ్యంగా క్రిమిలేయర్ వల్ల మాలల్లో మాదిగల్లో పూర్తిగా ఉద్యోగ ఉపాధి రంగాలలో తీరని నష్టం జరుగుతుందని వాపోయారు.. ఎస్సీ వర్గీకరణ జరపాలి అంటే పార్లమెంటులో చట్టం తేవడం, రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడం ద్వారా మాత్రమే జరగాలి తప్ప రాష్ట్ర ప్రభుత్వాలకి అధికారం లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ సూర్యాపేట అధ్యక్షుడు వేణు బలరాం, కట్ట సైదులు, కట్ట మురళి, గండమల్ల వినయ్, జంగం కరుణాకర్, గండమల్ల గిరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేట

అమ్మవారి అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. విజయదశమి పండుగ సందర్భంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంతోషిమాతను దర్శించుకుని, శమీపూజ చేసిన అనంతరం జమ్మిగడ్డలో ఏర్పాటుచేసిన దసరా వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. చారిత్రాత్మకమైన పిల్లలమర్రి శివాలయానికి అతి త్వరలో నిధులు కేటాయిస్తామన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి, గట్టు శ్రీను,రమణా రెడ్డి, కౌన్సిలర్లు షఫీ ఉల్లా,జ్యోతి కరుణాకర్, మాజీ కౌన్సిలర్ ఊర గాయత్రీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధ్వర్యంలో బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని పొనుగోడు గ్రామములో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చామకూరి ఆంజి గౌడ్ అధ్వర్యంలోబతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా అట్టి కార్యక్రమంలో పాల్గొన్న యువతులకు మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ గారి నాయకత్వంలో బతుకమ్మ పండుగ ఖ్యాతి ఎల్లలు దాటిందన్నారు. అనునిత్యం తెలంగాణ అభివృద్ధి కొరకే పాటుపడిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి రాం సైదులు,గూడిపూరి ప్రసాద్,నందిపాటి వేణు,పంగా సందీప్,రాం మధు,శ్రీకాంత్ పాల్గొన్నారు

ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం దసరా పండగ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ఎంపీకి ప్రత్యేక అర్చనలు, పూజలు చేసి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అర్రూరి శ్రీశైలంతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

బేగంపేటలో గంజాయి అమ్మకాలు!

నవతెలంగా-రాజపేట

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో లో గంజాయి విపరీతంగా యువత వినియోగిస్తూ అప్రశాంతతకు కారకులవుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఆదివారం వారు మీడియాకు తమ ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో బేగంపేట సంఘటనలు కలకలం సృష్టిస్తున్నాయన్నారు.ఇట్టి గంజాయిని కొందరు వ్యక్తులు హైదరాబాద్ రసూల్‌పుర నుండి తెస్తున్నట్లు వివరాలు చెప్పారు.గంజాయి వాడకం వల్ల ఓ వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి ఆస్పత్రి పాలైనట్లు చెబుతున్నారు.ఈ విషయంపై ప్రభుత్వం ,పోలీసులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు.